
2 లో..

**కోదాడలో భాజపా జెండా ఎగరడం ఖాయం**

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 09 ఫిబ్రవరి 2026 పేజీలు : 14


9 లో..

## అదుపు తప్పి సాగర్ ఎడమ కాలువలోకి దూసుకెళ్లిన కారు

ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత, డ్రైవర్ సురక్షితం

# కృష్ణ నీరు రాదు..
# ఫ్లోరిన్ పోదు.. కరువు తీరదు

దశాబ్దాలుగా మారని మును"గోడు" దుస్థితి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3477 గ్రామాలలో ఫ్లోరిన్ పీడన

నాలుగు దశాబ్దాలుగా నానుతున్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్

చర్లగూడెం ప్రాజెక్టుకు కెసిఆర్ శంకుస్థాపన చేసి 11 ఏళ్లు


2 లో..

# 7,8 డివిజన్లో రోడ్ షో చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల

. నల్గొండలో బ్రురి, గుమ్మల, మంత్రి లీలల సర్కార్ నడుస్తుంది

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మారగోని గణేష్ , చిన్న బత్తిని

సుందరి జయప్రకాష్ మద్దతుగా కంచర్ల

నల్గొండ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ 7వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మారగోని గణేష్, 8వ డివిజన్ అభ్యర్థి చిన్న బత్తిని సుందరి జయప్రకాష్ కు మద్దతుగా, శనివారం డివిజన్లో భారీ రోడ్ షో నిర్వహించారు. సందర్భంగా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో నల్గొండను రూపురేఖలు మార్చామని అన్నారు. నల్గొండ ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడిందని కేసీఆర్ నాయకత్వం లోని ఈరోజు ఇంత అభివృద్ధి జరిగిందని అన్నారు. కార్పొరేషన్ లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిస్తే కాంగ్రెస్కు బుద్ధి వస్తుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. నల్లగొండలో గుమ్మల బ్రురి కోమటిరెడ్డి లీలల సర్కార్ నడుస్తుందని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మార్గోని గణేష్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా కౌన్సిలర్ గా డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు. కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కుల రాజకీయాలు చేస్తూ ఇన్ని ప్రయత్నాలు చేసిన నా గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు. తాను ప్రజల అభివృద్ధి కోసం వస్తున్నారని, ఆశతో కాద ని అన్నారు. అధికార పార్టీ ఎంత డబ్బు పెట్టిన ప్రజలు బిఆర్ఎస్ ని గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేప వెంకట్ రెడ్డి, స్థానిక డివిజన్ల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# కోదాడలో భాజపా జెండా ఎగరడం ఖాయం: ఎన్. రామచందర్ రావు

### వంచన చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి: రామచందర్ రావు పిలుపు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):

కోదాడ తెలంగాణను దోచుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని బిజెపి నేత ఎన్. రామచందర్ రావు అన్నారు. కోదాడ పట్టణంలో మున్సిపాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, రంగా థియేటర్ చౌరస్తా వద్ద కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్



పార్టీలు అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలకు పాల్పడుతోందని, మరోవైపు బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ రెండు కూడా అవినీతి పార్టీ లేనాని ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అంతటా అభివృద్ధి పరుగులు తీస్తోందని, కానీ రాష్ట్ర పాలకులు కేంద్ర నిధులను దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. కోదాడను అమృత్ పథకం కింద అభివృద్ధి చేసి, ప్రతి ఇంటికీ మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సొమ్మును దోచుకుంటున్న పాలకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చింది. యువత మార్పు కోరుకుంటున్నారని, తెలంగాణ ప్రజలను వంచిస్తున్న పార్టీలకు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి రాజ్యమేలుతోందని కాంగ్రెస్ అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోదాడ అభివృద్ధి కేవలం ఎన్నికల హామీలకే పరిమితమైంది. మురుగునీటి సమస్యలు, అధ్వాన్నపు రోడ్లతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ దుస్థితి మారాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి



అని వ్యాఖ్యానించారు. కమలం గుర్తుకు ఓటు వేసి భాజపా అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కొండా సత్యనారాయణ,కొప్పుల నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజి యాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకటరామయ్య,నూనె సులోచన, యాదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నీరు రాదు.. ఫ్లోరిన్ పోదు..కరువు తీరదు

### దశాబ్దాలుగా మారని మును"గోడు" దుస్థితి
### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3477 గ్రామాలలో ఫ్లోరిన్ పీడన
### నాలుగు దశాబ్దాలుగా నానుతున్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్
### చర్లగూడెం ప్రాజెక్టుకు కెసిఆర్ శంకుస్థాపన చేసి 11 ఏళ్లు

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 08, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గానికి ప్రజలు కలలుగన్న కృష్ణ సాగునీరు రాదు.. ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరిన్ బాధలు పోవు.. ప్రజల కరువు తీరదు అన్న చందంగా మారింది. దేశానికి స్వాతంత్య్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినా మునుగోడు నియోజకవర్గం పరిస్థితి నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగానే ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలకుల మధ్య విభేదాలతో కృష్ణ సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగలేదు. నేడు తెలంగాణ ఏర్పడ్డాక జిల్లాల మధ్య అధికారుల మధ్య పాలకుల మధ్య విభేదాలతో మరోసారి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ముందుకు సాగడం లేదు. కరువు కాటకాలతో వర్షపు ఆధారంతోనే పంటలు పండిస్తూ ఫ్లోరిన్ వ్యాధికి బలైపోతూ మునుగోడు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు జీవచ్ఛవాలుగా మారి జీవిస్తున్నారు. దేశానికి స్వాతంత్య్రం రాక ముందే 1945 లో అప్పటి నిజాం ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బట్లపల్లి గ్రామంలో ఫ్లోరోసిస్ వ్యాధి ని కనుగొన్నది. నాటి నుంచి నేటి వరకు ఫ్లోరోసిస్ గురించి పరిశోధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3477 ఆవాస గ్రామాలలో ఫ్లోరిన్ మోతాదుకు మించి ఉన్నట్లు కనుగొన్నారు. తాగు సాగు నీటిలో 0.5 పిపీఎం నుంచి 1.00 పిపిఎం వరకు ఉండాల్సిన ఫ్లోరిన్ ప్రమాదకరంగా 3.00 పి పి యం నుంచి 28.00 పిపిఎం వరకు ఉన్నట్లుగా ప్రభుత్వ పరిశీల లోనే బయటపడింది. దీనికోసం తాత్కాలిక చర్యలుగా పట్టిక ద్రావణాలు ఫిల్టర్ ప్లాంట్లు వంటివి పెట్టినా అవి శాశ్వత పరిష్కారం కాదన్నది ప్రభుత్వాలు



కోర్టులు సైతం గుర్తించాయి. ఈ ఫ్లోరోసిస్ వ్యాధితో వేలాదిమంది గత ఏడు దశాబ్దాలుగా కాళ్లు, చేతులు అష్ట వంకర్లు తిరిగి వికలాంగులుగా, జీవచ్ఛవాలుగా మారిపోయారు. వందలాదిమంది ఈ వ్యాధికి బలై మరణించారు. ఈ విషయంపైనే కంచుకట్ల సుభాష్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించారు. అంశాల స్వామి అనే ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తుని నాటి భారత ప్రధాని వాజ్పేయి దగ్గరకు తీసుకెళ్లి చూపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫ్లోరిన్ నీటి పరిష్కారానికి ప్రభుత్వాలు తాత్కాలిక ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కోసం అంతగా చొరవ తీసుకోలేదని చెప్పవచ్చు. దీని కోసమే ఎస్ ఎల్ బి సి స్వరంగ మార్గాన్ని ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వాలు ఆలోచించి ప్రారంభించినా 45 ఏళ్లు గడిచినప్పటికీ దానిని పూర్తి చేయలేకపోయారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆలోచనలు మారి పోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 11 ఏళ్ల క్రితం 2015 లో మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు శాశ్వతంగా సాగు తాగు నీటిని అందించడానికి ఎప్పటినుంచో ఆలోచనలో ఉన్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముందుకొచ్చారు. ఫ్లోరిన్ వ్యాధికి పూర్తి పరిష్కారం దొరుకుతుందని, కరువు నేలకు సాగునీరు లభిస్తుందని, ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని ఈ ప్రాజెక్టును చేపట్టి మర్రిగూడ మండలం చర్లగూడెం ప్రాంతంలో ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువలకు నీటిని తరలించాలని నిర్ణయించి పనులు ప్రారంభించారు.

### కరువు నేలకు కృష్ణ నీరు వస్తుందని ఆశ తో ఉన్న ప్రజలు

దశాబ్దాలుగా సాగునీటికి నోచుకోని మునుగోడు, దేవరకొండ నియోజకవర్గ ప్రాంతాలు కృష్ణ నీరు వస్తుందని తమ బీడు భూములు సాగు భూములుగా మారుతాయని, ఫ్లోరిన్ నుంచి విముక్తి లభిస్తుందని ఆశించారు. దశాబ్దాలు గడుస్తున్న ప్రాజెక్టుల పరిస్థితి అంతకంతకు దయనీయంగానే మారుతూ వస్తున్నది. ఇక పూర్తి అవుతుందని ఆశతో ఉన్న సమయంలోనే మహబూబ్నగర్ ప్రాజెక్టుల డిజైనింగ్ చీఫ్ ఇంజనీర్, ఈఎంసీలు కలిసి మళ్లీ కృష్ణ నీరు రాకుండా అడ్డుపడ్డారు. ఎన్నో ఉద్యమాలతో ముందుకు వచ్చిన ఈ ప్రాజెక్టు ను ఒకప్పుడు తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల మధ్య ఉన్న విభేదాల కారణంగా ముందుకు కదలలేదు. నేడు తెలంగాణ రాష్ట్రం సాధించినా మళ్లీ జిల్లాల మధ్య విభేదాలు పొడచూపుతున్నాయి. తమ ప్రాంతానికి నీళ్ళు రావాలని పాలకులు ప్రజలు చివరకు ఇంజనీరింగ్ అధికారులు సైతం భావించడంతో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు మళ్లీ మొదటికే వచ్చాయి. వందల కోట్ల రూపాయలను వ్యక్షించి పనులు సాగుతున్న సమయంలో కొన్ని రిజర్వాయర్లు పూర్తి అవుతున్న సమయంలో ఇంజనీరింగ్ అధికారులు అడ్డుకోవడం మునుగోడు దేవరకొండ ప్రజలను తీవ్రంగా నిరాశకు గురి చేస్తున్నది. ప్రజలు కలలుగన్న సాగునీరు సాగునీరు ప్రాజెక్టులకు మోక్షం లభిస్తుందా లేదా అన్నది ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.



### సమన్యాయం పేరుతో డిజైన్ ఇంజనీర్ మోసం

ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి కాలువకు అటు వట్టెం రిజర్వాయర్కు నీటిని 440 మీటర్ల ఎత్తులో నీటిని తరలిస్తే సమన్యాయంగా ఉంటుందని డిజైన్ చీఫ్ ఇంజనీర్ ఈఎన్సీని మోసం చేసినట్టుగా స్పష్టమవుతున్నది. ఏదుల రిజర్వాయర్ నుంచి 436.70 లెవెల్ వద్దనే వట్టెం ప్రాజెక్టుకు అటు నుంచి పాలమూరు రంగారెడ్డికి ప్రాజెక్టుకు నీరును తరలిస్తున్నారు. డిండి కాల్వలకు మాత్రం 440 మీటర్ల ఎత్తు చూపిస్తూ ఈఎంసిలో నిర్ణయించారు. దీనివలన 440 మీటర్ల ఎత్తు వరకు నీరు ఎప్పుడు వచ్చే అవకాశమే లభించడం లేదు. 436.70 లెవల్ లోనే నీరంతా వట్టెం ప్రాజెక్టుకు వెళ్ళి పోయే అవకాశం ఏర్పడింది. ఏదుల రిజర్వాయర్ లో నాలుగు టీఎంసీల నీటి నిలువ ఉంటేనే 440 మీటర్ల ఎత్తులో నీటిని తీసుకునే అవకాశం ఉంటుంది. అందులో ఎప్పుడూ రెండు టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండే అవకాశం ఉన్నది. ఆ సమయంలోనే వట్టెం ప్రాజెక్టుకు నీరును తరలిస్తున్నారు. కృష్ణ నది ఉధృతంగా వరద నీరు ప్రవహించిన 1500 క్యూసెక్కుల నీరు కొన్ని రోజుల వరకు మాత్రమే వచ్చే అవకాశం ఉందని, దీనివలన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిపోనున్నదని రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి వివరించారు.



# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మోర్తాల సునీత రమణారెడ్డి**



**ఆలేరు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 12 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మోర్తాల సునీత రమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడప తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో కోటి 5 లక్షలతో వార్డు అభివృద్ధి చేశానన్నారు. నన్ను గెలిపించినట్లయితే ఆలేరులో ఆధార్ సెంటర్ లేక పెద్దలు పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఏజెన్సీ వారితో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫిల్టర్ నీటి కోసం వాటర్ ప్లాంట్ లు నా సొంత నిధులతో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. మురికి కాలువలు డ్రైనేజీ మరియు సిసి రోడ్లు నిర్మాణం చేయిస్తామన్నారు. వార్డుల్లోని అన్ని వీధులలో 150 సీసీ కెమెరాలు సొంత నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామన్నారు. వార్డులోని ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసాతో అండగా ఉంటామన్నారు. బీసీ కాలనీ సిల్క్ నగర్ మార్కెట్ నగర్ లోని ఇంటి నెంబర్లు లేని వారికి ఇంటి నెంబర్ వచ్చేలా కృషి చేస్తామన్నారు. పేదవారికి వృద్ధులకు కంటి ఆపరేషన్లు మెడికల్ క్యాంపులు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పిస్తామన్నారు. పేద విద్యార్థిని విద్యార్థులకు చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కటకం సునీత, గట్టు రాజు, శ్రీకాంత్ రెడ్డి ,విజయ జ్యోతి పున్నారెడ్డి ,జాను, అలివేలు, జమల్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

**ఇంటింటి ప్రచారం లో పాల్గొన మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ , ఫిబ్రవరీ 09(ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీలో 17,4,16, వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు 17వ వార్డు



అభ్యర్థిగా పొట్ట మధు కారు గుర్తుకు. 4వ వార్డు అభ్యర్థిగా ఫజల్ కారు గుర్తుకు,16వ వార్డు అభ్యర్థి గా కేతావత్ రుప్లా నాయక్ కారు గుర్తుకు ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 30,వ వార్డు అభ్యర్థి లయీఖ్ అహ్మద్, భారీ మెజారిటీ తో గెలిపించండి

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**30వ వార్డు లో రెండు కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తా**

**భువనగిరి,ఫిబ్రవరి8**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 30వ వార్డు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న లయీఖ్ అహ్మద్ తో పాటు ఇతర వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భువనగిరి లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మంత్రి సీతక్క తెలిపారు ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి,రేవంత్ రెడ్డి,ప్రజా పాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు,



మహిళలకు ఉచిత బస్సు,ప్రయాణం,రైతులకు రుణమాఫీ,ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం,పంపిణి ,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అదే విధంగా మైనారిటీ లకు బ్యాంకు లింకేజి రుణాలు రేవంత్ రెడ్డి కా తోఫా



షాదీ ముబారక్ లాంటి పథకాలు అనేక పథకాలు వచ్చాయని అన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు లాయక్ అహ్మద్ పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు.అలాగే 30వ వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ లయీఖ్ అహ్మద్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకొని 30వ,వార్డును ఆదర్శ వార్డుగా,తీర్చి దిద్దుతానని బడ్జెట్ రిలీజ్ చేస్తానని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కౌసర్ అజహర్,బబ్బు,సల్మాన్ వాహెద్ కామిల్ కార్యకర్తల పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం... ఆశీర్వదించండి

**-- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి భోగ భానుమతి విష్ణు**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):**

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలోని 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భోగ భానుమతి విష్ణు ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను కలుసుకుని వార్డులో ఉన్న పెన్షన్లు, పేదల సంక్షేమ పథకాల అమలు వంటి అనేక ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు అవకాశం కల్పిస్తే ఈ సమస్యలన్నింటిని



ప్రాధాన్యతగా పరిష్కరించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే పార్టీ కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను భోగ భానుమతి విష్ణు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- 3వ వార్డు అభ్యర్థి కుందూరు వెంకటరెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం 3వ వార్డులో తన సతీమణితో కలిసి ఇంటింటికి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి 3వ వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా అని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.వార్డులో సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు మీ ముందుకు వస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఫిబ్రవరి 11 న జరగబోయే మునిసిపాలిటి ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న 9 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెల మోని మంగ విజయ్

దేవరకొండ,ఫిబ్రవరి 8,( ప్రజాజ్యోతి ): దేవరకొండ మునిసిపల్ ఎన్నికల ప్రచారం లో 9వార్డు కాంగ్రెస్ అభ్యర్థులు గెలమోని మంగ విజయ్ దూసుకుపోతున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా వార్డు ప్రజల ప్రయోజనాలే పరమావధిగా వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తానని, ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాలను నమ్మవద్దని,అభివృద్ధిని ఆశీర్వదించాలని కోరారు. గెలిచిన వెంటనే అర్హులైన వృద్ధులకు పింఛన్లు అలాగే తొమ్మిదవ వార్డులో సురక్షితమైన నీటి కోసం వాటర్ ప్లాంట్ ను మరియు దొంగల అధికంగా పడుతున్నారు కాబట్టి 9వ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు, అలాగే కుక్కలు కోతులు నుండి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేశారు. వార్డు అభివృద్ధి కోసం అభివృద్ధి చేసే వారిని



ఎన్నుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో నాగులమ్మ చెరువు నీళ్ళు కలుషితం



**నాంపల్లి, ఫిబ్రవరి,08(ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రంలో ఉన్న నాగులమ్మ చెరువు 14 ఏళ్ల తర్వాత నిండుకుండలా నిండింది.అలాంటి చెరువులో ప్లాస్టిక్, రసాయనిక వ్యర్థ పదార్థాలను, కళేబరాలను ప్రజలు పారవేస్తున్నారు. దీంతో చెరువులో ఉన్న నీరంతా కలుషితమవుతుంది. బస్టాండ్ నుండి చౌరస్తా వెళ్లే ప్రధాన రహదారికి చెరువు ఆనుకొని ఉంది. విపరీతమైన దుర్వాసన వస్తుంది. రోడ్డుపై ప్రయాణించే పాదచారులు, వాహనదారులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. చెరువులో ఎలాంటి వ్యర్థ పదార్థాలు పడవేయవద్దని పలువురు కోరారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పతి గెలుపు కోసం.. సతి ముమ్మరంగా ప్రచారం

**– మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి చంద్రారెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హాలియా పట్టణంలోని ఏడవ వార్డులో బరిలో నిలిచిన చింతల చంద్రారెడ్డి గెలుపు కోసం తన సతీమణి మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి చంద్రారెడ్డి సతీమణి చింతల దీప్తి ప్రచారంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో వార్డు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుపర్చడం,అంతర్గత రహదారుల నిర్మాణం



చేపట్టడం దోమల సమస్యను నివారిస్తామని హామీ ఇచ్చారు.వార్డు సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రచారంలో ఆమె వెంట మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**ఆలేరు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**

ఒకసారి ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించినట్లయితే వార్డు అభివృద్ధి పనులు చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు అభ్యర్థి జూకంటి సంపత్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఓట్లు అడుగుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండోస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, నీలం వెంకటస్వామి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాసికంటి శ్రీనివాస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**ఆలేరు ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో 8 వ వార్డు అభ్యర్థి పాసికంటి శ్రీనివాస్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ఇన్చార్జి రచ్చ రామ నరసయ్య ఓటర్లను కోరారు. ఆదివారం ఎన్నికలలో భాగంగా ఇల్లులు తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల అవుతున్న ఇంతవరకు అభివృద్ధి జరగలేదన్నారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి అని గుర్తు చేశారు. అందుకే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి, మదర్ బాయ్, సిద్దులు, అశోక్ ,జలంధర్, ప్రశాంత్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రాజేష్ మృతి ముమ్మాటికీ పోలీసుల వేధింపులే: ఎన్. రామచందర్ రావు

## రాజేష్ మృతిపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఇది పోలీసుల అతి ప్రవర్తన వల్లే జరిగిందని బీజేపీ



నేత ఎన్. రామచందర్ రావు ధ్వజమెత్తారు. ఆదివారం కోదాడలో రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజేష్‌ను అక్రమంగా నిర్బంధించి, కోర్టులో హాజరుపరచకుండా నాలుగు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకునే ప్రభుత్వం, దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.



స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు ఈ ఘటనపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఇది కేవలం ఒక యువకుడి మృతి మాత్రమే కాదని, దళిత సమాజంపై జరుగుతున్న దాడిగా తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం భారీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కొండా సత్యనారాయణ,కొప్పుల నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజి యాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకటరామయ్య,నూనె సులోచన, యదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### 12 వ వార్డు అభ్యర్థి జట్ట నీరజ



ఆలేరు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)
ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని 12 వ వార్డు అభ్యర్థి జట్ట నీరజ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం యాదగిరి, ఎగిడి బాలరాజు, శ్రీనివాస్, బాలరాజు ,సాయికుమార్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యాప్‌ల పేరుతో రైతులకు యూరియా కష్టాలు

### యాప్ విధానం రద్దు చేయాలి

### టీడీపీ మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య

**గరిడేపల్లి,ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి):**
యూరియా పంపిణీలో యాప్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండల టీడీపీ అధ్యక్షుడు కీసరి నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి రైతుకు స్మార్ట్ ఫోన్,నెట్ సౌకర్యం లేదని,యాప్ డౌన్‌లోడ్,బుకింగ్, ఓటీపీ విధానం రైతులందరికీ అవగాహన లేదన్నారు. యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి అన్ని ఫర్టిలైజర్ షాపులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు చలిలో గంటల తరబడి నిల్చోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో యూరియా మెండుగా ఉండి,ఆయకట్టు ప్రాంతాల్లో కొరత ఏర్పడటం దారుణమన్నారు. యూరియా సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతుల పక్షాన తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. యాప్‌లో పేరు రిజిస్టర్ చేయడం,ఓటీపీ రావడం లాంటి సమస్యల వల్ల ఎరువు దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోంది అని అన్నారు. ఈ సమావేశంలో షేక్ మస్తాన్, పాతకోటి లింగారెడ్డి,పశ్య సీతారాంరెడ్డి,మీరా, పాండు,మామిడి వెంకటేశ్వర్లు, తదితరులు.



# 21,వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా రాహేలా అంజుమ్ రహీం ముతహర్ మసూద్

### గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి

### ఉంగరం గుర్తు సిరియల్ నెంబర్ 4 పై ఓట్లు వేసి గెలిపించండి

### వార్డు ను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తాను





**భువనగిరి,ఫిబ్రవరి 8సామాజిక**
(ప్రజాజ్యోతి)భు వనగిరి,మున్సిపాలిటీ పరిధిలో ని,21వ వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న,విద్యావ ంతురాలు రాహేలా అంజు రహీం ముతహర్,మసూద్.ఎన్నికల ప్రచారం లో భాగంగా ఓటర్లను కలిసి తమకు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,21వ వార్డులో ఎవ్వరికి,ఎటువంటి ఆపద వచ్చిన ముందుండి వారికి అండగా నిలబడ్డాను. గడప గడప కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లో కృషి చేశాను. ఇక్కడే పుట్టి మీమధ్య లోనే బ్రతికిన వార్డు ప్రజల మద్దతుతో,ఓటరు మహాశాయుల దీవెనలతో గతం లో కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయాను. అదే విధంగా,నేను పీజీ వరకు చదువుకున్న విద్యావంతు రాలిని వార్డులో సమస్య లు తెలిసిన దానిని,కావున వార్డు లో ఉన్న యువత పెద్ద మనుషులు అక్క చెల్లెళ్లు యువత ఆలోచించి, 21వ వార్డు కౌన్సిలర్ గా ఉంగరం గుర్తు సీరియల్ నెంబర్ లి4 పై ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# జోరుగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

### అభ్యర్థి షాహిదా బేగం గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**



నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం వార్డులో విస్తృతంగా కౌన్సిలర్ అభ్యర్థి షాహిదా బేగం మక్బుద్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కేవలం తమ పార్టీతోనే సాధ్యమని చెప్పారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ,పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి షాహిదా బేగంను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు,వార్డు ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉండే అభ్యర్థిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శేఖరాచారి,మన్సూర్,జిలాని,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువునా అన్యాయం



### కక్రీ శివ సుబ్బారావు దంపతుల కన్నీటి పర్యంతం

### స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామన్న వార్డు ప్రజలు

### సుబ్బారావు దంపతులను ఓదార్చిన వార్డు నాయకులు

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడితే, కనీస గుర్తింపు లేకుండా వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇచ్చి తమను అవమానించారని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్రీ శివ సుబ్బారావు దంపతులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అరాచక పాలనలో అనేక ప్రలోభాలకు గురిచేసినా, ఎన్ని అవమానాలు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా నిలబడిన తమకు, నేడు పార్టీ పెద్దలు వెన్నుపోటు పొడిచారని అన్నారు. ఏ సంబంధం లేని వ్యక్తికి గంటల వ్యవధిలో టికెట్ ఇచ్చి తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని వాపోయారు. అయితే, వార్డు ప్రజలు మాత్రం మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. నిస్వార్థంగా సేవ చేసిన శివ సుబ్బారావును స్వతంత్ర అభ్యర్థిగా గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించని పాలకులకు ఓటుతో బుద్ధి చెబుతామని, శివ సుబ్బారావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. కన్నీటి పర్యాంతం అవుతున్న శివ సుబ్బారావు దంపతులను వార్డు ప్రజలు ఓదార్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు బద్దం భద్రారెడ్డి, గరినే కోటేశ్వరరావు, దానాల వెంకయ్య, కంబాల రంగ, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, అఖిలేష్ రెడ్డి, బండారు భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

**నడిగూడెం,ఫిబ్రవరి 08, ప్రజా జ్యోతి:**

మండల కేంద్రంలో గల శ్రీకొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974--75 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తమను విద్యావంతులుగా తీర్చిదిద్దిన గురువులైన విరామప్రధానోపాధ్యాయులు పసుపులేటి బిక్షమయ్య,విరామ డ్రిల్ మాస్టర్ హబీబుద్దీన్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఈ పాఠశాలలో పొందిన విద్య,క్రమశిక్షణ తమ జీవితాల్లో ఎంతో కీలక పాత్ర పోషించిందని తెలిపారు.ఉపాధ్యాయులు చూపిన మార్గదర్శనం వల్లే తాము వివిధ రంగాల్లో స్థిరపడగలిగామని కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు.
సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, అనుభవాల పంచుకోవడం, జ్ఞాపికల ప్రదర్శన నిర్వహించారు.అలాగే భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధికి సహకరించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ద్వారా సహాయ కార్యక్రమాలు చేపట్టాలని



నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండి అఫ్జల్, చిల్లంచర్లసత్యనారాయణ, పున్నం గోపాలరావు,కె వి ఎస్ ఎన్ గుప్తా,శ్రీ ఆంజనేయులు, నూనె వెంకన్న, కొల్లు వెంకటేశ్వరరావు,రఘు నాగేశ్వరరావు,కారంశెట్టి సత్యనారాయణ,షరీఫ్, దుర్గ దత్త,ధనలక్ష్మి, విద్యాసాగర్, లక్ష్మీనారాయణ రెడ్డి,దుర్గారావు, లింగయ్య,విజయ కుమారి, రామ్ రెడ్డి,అనసూర్య,వీర కుమారి,కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేశారు.

# 28వ వార్డు అభ్యర్థి పిడతల శారద, శ్రీనివాసరావు విస్తృత ప్రచారం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిడతల శారద, శ్రీనివాసరావు వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం విస్తృతంగా పర్యటించారు. గడప,గడపకు తిరుగుతూ తనకు తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే తమకు ఎంతో సేవ చేస్తానని అన్నారు. తానికి అవకాశం కల్పించి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఓటర్లను కోరారు.

# మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**కోదాడ టౌన్,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ వార్డులో విస్తృతంగా పర్యటించారు. గడప,గడపకు తిరుగుతూ మున్సిపల్ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, శక్తివంచన లేకుండా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో సమస్యలన్నింటినీ పూర్తి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థి పగడాల నాగరాజు గెలుపుకు కృషి చేయాలి

**జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ లింగారెడ్డి**

**11వ వార్డులో జోరుగా ఇంటింట ప్రచారం**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు,ప్రజా సమస్యల పరిష్కారానికి అభ్యర్థుల గెలుపు అనివార్యమని జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్ణాటక లింగారెడ్డి అన్నారు, ఆదివారం 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల నాగరాజు కు మద్దతుగా ఆయన వార్డులో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు,వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు,ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అనరు,పగడాల నాగరాజు వంటి నిబద్ధత గల నాయకులను గెలిపించుకోవడం ద్వారా వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు,గతంలో కాంగ్రెస్ హయాంలో



జరిగిన అభివృద్ధిని,ప్రస్తుత అవసరాలను ప్రజలకు వివరించారు,ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని నాగరాజు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అభ్యర్థి పగడాల నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మద్దతు తెలుపుతున్న పెద్దలకు,వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.



# కర్ల రాజేష్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేసిన బీఎస్పీ పార్టీ నాయకులు

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి రాజేష్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ లక్ష రూపాయల చెక్కును కర్ల రాజేష్ తల్లి లలితకు అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అనడం, ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కొన్ని కోట్ల రూపాయల కుంభకోణాలు జరిగినాయి అని బీజేపీ పార్టీ అనడం ఇలా అన్ని అన్ని పార్టీలు అవినీతికి పాల్పడ్డాయి అని ఈ నేపథ్యంలో ఇన్ని కోట్ల రూపాయల



కుంభకోణాలు చేసిన వారిని వదిలివేసి ఒక లక్ష రూపాయల విషయంలో ఎటువంటి తప్పు చేయని కర్ల రాజేష్ ని ప్రభుత్వమే హత్య చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ ముదిరాజ్, దయాకర్ మౌర్య, కరుణాకర్ బహుజన్, సాలె రామారావు, కత్తి వీరన్న, కర్ల ప్రేమానంద్,యర్రా రాంబాబు, నియోజక వర్గ అధ్యక్షులు కాంపాటి వీరస్వామి, గోపాల స్వామి, మాతంగి యోసుబాబు, మామిడి స్టాలిన్, కాన్షీరాం తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళి మోసపోకండి

ఆలేరు ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ దొంగ హామీల తో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిను సైతం అని కేసీఆర్ బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీ కి కొల్లూరు నాయకులు రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్,యువజన విభాగం మండల అధ్యక్షుడు ఐలీ కృష్ణ, గాజుల చెంద్రయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు



# నార్కట్ పల్లి టౌన్ లో పవర్ సప్లై నిలిపివేత

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి): నార్కట్పల్లి టౌన్ లో రోడ్డు వైడనింగ్ వర్క్ లో భాగంగా రోడ్ కి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్ యొక్క కరెంటు వైర్ ఫిట్టింగ్ చేయడానికి ఉదయం 10:00 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నార్కట్పల్లి జంక్షన్ నుండి కామినేని వైపు మరియు నల్గొండ రోడ్డు మాధవ ఏడవల్లి విలేజ్ వరకు అగ్రికల్చర్ ఫీడర్ కరెంట్ సప్లై నిలిపివేలునట్లు ఏఈ చంద్రశేఖర రావు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మీ బిడ్డ గా... బియ్యం మీ ఇంటికే తెచ్చిస్తానమ్మా..!

## వయోవృద్ధులకు సేవ చేసేందుకు సర్పంచ్ బెజ్జం సాయి నిర్ణయం

## గ్రామస్తుల హర్షం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 08,( ప్రజాజ్యోతి ):**

మీద పడుతున్న వృద్ధాప్యం... అయినా బతుకుబండి సాగాలంటే.. గుప్పెడు మెతులు లోనికి వెళ్ళాలి.. దానికోసం ప్రభుత్వ చౌక ధరల దుకాణం లో ఇచ్చే బియ్యం తెచ్చుకునేందుకు కర్ర ఊతం తో.. తడబడుతూ వెళ్తున్న వయోవృద్ధులను చూసి చలించిన దామరచర్ల మండలం సర్పంచ్ బెజ్జం సాయి (సైదులు) ఇకపై ప్రతి నెల గ్రామంలోని వయోవృద్ధులందరికీ ప్రతినెల రేషన్ దుకాణం నుండి ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం తీసుకువచ్చి తానే ఇంటింటికి అందిస్తానంటూ హామీ ఇచ్చారు. దీంతో సర్పంచ్ నిర్ణయానికి గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి చేరుకున్న సర్పంచ్ సాయి కొందరు వయోవృద్ధులకు రేషన్ బియ్యాన్ని వారి ఇళ్ళకు చేర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు సన్న బియ్యంతో కడుపునిండా అన్నం తినాలని ఆరు కిలోల ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. వాటిని వయోవృద్ధుల ఇంటికి ప్రతి నెల నేరుగా చేర్చేందుకు



సంకల్పించానని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి వయోవృద్ధుల కుటుంబానికి తాను పెద్దకొడుకులా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర్తాల సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యుడు జంగం నాగరాజు, రేవూరి సునీత, మట్టపల్లి సైదులు, మట్టపల్లి వెంకన్న, గుజ్జుల వెంకట్ రెడ్డి, గుండెబోయిన మల్లికార్జున్, గంధం సైదులు, మడుపు నరేష్, రాయికింది విక్రమ్, చింతల మహేష్, గుండెబోయిన సాయి, మేడం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**నాయకురాలుగా కాదు సేవకురాలుగా మీ ముందుకు వస్తున్న**

**ఇండిపెండెంట్ అభ్యర్థి షహనాజ్ బేగం, ఎమ్ డి.అజార్**

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**





నల్గొండ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా హైదరాబాద్ రోడ్ లోని 33వ డివిజన్ హెచ్పీ గ్యాస్ పరిధిలో ని ఇండిపెండెంట్ అభ్యర్థి షహనాజ్ బేగం ఎన్నికల ప్రచారంలో భాగంగా డివిజన్ సమస్యలపై కార్నర్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా 33వ డివిజన్ ప్రజలు,ఓటర్లు మాట్లాడుతూ ..మా,33వ డివిజన్ లో సీసీ రోడ్ల నిర్మాణం నల్ల కలెక్షన్ లు ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ లు వాటర్ ప్లాంట్,మరియు ఇతర మౌళిక వసతులు కల్పించాలని అలాగే విద్య ఉపాధికొరకు అవకాశాలు కల్పించాలని ు అండగా ఉండాలని కోరారు. సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇండిపెండెంట్ అభ్యర్థి షహనాజ్ బేగం , మహమ్మద్ అజార్ మాట్లాడుతూ.. ఖచ్చితంగా నేను గెలవగానే మొదటగా ,నీటి సమస్య మరియు,వాటర్ ఫిల్టర్ నిర్మాణం అదే విధంగా వాటర్ ప్లాంట్ , సిసి రోడ్డు డ్రైనేజ్ ఇలా అన్ని రకాలుగా వార్డు ప్రజలు చెప్పినవన్నీ ఒక్క క్షణం ఆలోచించకుండా నెరవేరు స్తానని శపథం చేసి హామీ ఇచ్చారు. అజార్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆపద వస్తే అరక్షణం కూడా ఆగకుండా సేవ చేస్తానని అన్నారు నేను చేసే ప్రతి సేవ పేదోడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే మా అమ్మగారిని నన్ను ఆశీర్వదించి కత్తెర గుర్తు పై ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని 33 వ డివిజన్ ను ఆదర్శ వార్డు గా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ ప్రచారం కార్యక్రమంలో సమీకాన్, హమ్ము, హైమద్ అలీ, అండాలు రెహానా బేగం అథిల్ వార్డు ప్రజలు కార్యకర్తలు యువత ఓటర్లు పాల్గొన్నారు.

# 31,వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం ను భారీ మెజారిటీ తో గెలిపించండి

**మొదటి విడతలో 31వ వార్డులో కోటి రూపాయలతో అభివృద్ధి**

**భువనగిరి,ఫిబ్రవరి 8(ప్రజాజ్యోతి)**

భువనగిరి మున్సిపాలిటీ లోని 31వ,వార్డు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ (జావీద్) గెలుపు లో భాగంగా,డీసీసీ మాజీ ప్రధాన,కార్యదర్శి ఎండీ మజహర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆబెద్ అలీ ఆధ్వర్యంలో,ఎన్నికల ప్రచారం నిర్వహించ డం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ ఆరోగ్య శ్రీ డబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు. అదే విధంగా గతం లో 30,వ వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు శఫీఖ్



అహ్మద్ పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పించారని గుర్తు చేశారు. అలాగే 31వ,వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా సబిహా సుల్తానా షఫీఖ్ అహ్మద్ ను గెలిపించుకొని 31వ,వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 3 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్, ఎండీ మజహర్ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి షాదీఖానా చైర్మన్ ఎండీ ఏజాస్,ఎండీ హామెద్,నాయకులు జలీల్ షరీఫ్ఎండీ సలీం,ఎండీ మసూద్,ఎండీ సలీం,వసీమ్ ఎండీ అప్పు,మహిళా నాయకురాలు మాటూరి అచ్చాలు, బానోత్ అనూష బానోత్ నరేందర్ ఖలీఖ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# 29,వ వార్డు అభ్యర్థి పోతంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపించండి

## కోటి రూపాయలతో వార్డు అభివృద్ధి చేస్తాను..

## మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు

**భువనగిరి,ఫిబ్రవరి 8**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ, చేస్తున్న, భువనగిరి మున్సిపాల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్, రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు,ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.అదే విధంగా గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు పోతాంశెట్టి మంజుల పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు. అలాగే 29వ వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా పోతాంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపిం చుకొని 29వ,వార్డును ఆదర్శ వార్డుగా,తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఎన్నికల ప్రచారం లో గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ వర్లు నాయకులు రెహాన్, ఆసిమ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# కోదాడ అభివృద్ధికి నా దగ్గర మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉంది

**ఆర్కిటెక్ట్'గా నా మాస్టర్ ప్లాన్‌తో కోదాడ రూపురేఖలు మారుస్తా:**

**35 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే రూ. 1000 కోట్ల అదనపు నిధులు తెస్తా**

**గంజాయి బ్యాచ్‌ను తరిమికొట్టాలంటే బిఆర్ఎస్‌ను ఓడించాలి**

**ఎన్నికల తర్వాత బాలాజీ అపార్ట్‌మెంట్ - గుడిబండ రోడ్డు సమస్య పరిష్కరిస్తా**

**19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొల్ల కోటిరెడ్డి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం**

**ఎమ్మెల్యే నలమాడ ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

కోదాడ రూరల్ ఫిబ్రవరి 08( ప్రజాజ్యోతి)

గత పాలనలో కోదాడలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం ఉంది" అని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొల్ల కోటిరెడ్డికి మద్దతుగా ఆమె నిర్వహించిన రోడ్ షోకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆమె చేసిన ప్రసంగం ప్రజల్లో ఆశను రేకెత్తించింది.కోదాడ మున్సిపాలిటీ సర్వతోముఖాభి వృద్ధికి తన వద్ద స్పష్టమైన విజన్ మరియు మాస్టర్ ప్లాన్ సిద్ధంగా ఉందని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె 19వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొల్ల కోటిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె ఉద్వేగభరిత ప్రసంగం చేశారు."కోదాడ పట్టణాన్ని ఒక అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అందుకు మీరు చేయాల్సిందల్లా 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే" అని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి ఉద్ఘాటించారు.

**నేను ఆర్కిటెక్ట్‌ను,నా దగ్గర మాస్టర్ ప్లాన్ ఉంది:**

"నేను స్వయంగా ఒక ఆర్కిటెక్ట్‌ను. కోదాడ పట్టణాన్ని ఎలా సుందరీకరించాలి, మౌలిక వసతులు ఎలా మెరుగుపరచాలనే దానిపై నేనే స్వయంగా ఒక మాస్టర్ ప్లాన్ గీసుకున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల దాన్ని అమలు చేయలేకపోయాను. ఇప్పుడు మన ప్రభుత్వం ఉంది, మన,మీ, ఉత్తమ్ అన్నా రాష్ట్రంలో ప్రధాన శాఖలలో మంత్రిగా ఉన్నారు కోదాడను అభివృద్ధి చేసి చూపిస్తాను" అని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.గతంలో పట్టణంలో ఎదురైన అనేక సమస్యలను



ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో వచ్చిన కొన్ని లోపాల వల్ల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదు. వీటిని అధిగమించి, పట్టణ అభివృద్ధికి ముందుకు సాగాలంటే మున్సిపాలిటీలో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలి" అని ఓటర్లను కోరారు.కోదాడ పట్టణంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై వస్తున్న విమర్శలను కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి గారు కొట్టిపారేశారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ,పట్టణ అభివృద్ధి మాయాజాలం కాదని, ప్రజల కళ్ల పట్టణంలో ప్రధాన సమస్యగా మారిన డ్రైనేజీ వ్యవస్థపై ఆమె మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు వరద ముప్పు నుండి విముక్తి కలిగించేందుకు భారీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రణాళిక సిద్ధమైందని తెలిపారు. ఇప్పటికే పట్టణంలోని చెరువుకట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు దాదాపు రూ. 4.4 కోట్ల వ్యయంతో ప్రధాన డ్రైనేజీ కాలువల పనులు కొనసాగుతున్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలోనే వెల్లడించారు. ఇవి కేవలం ఆరంభం మాత్రమేనని, పూర్తిస్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టును త్వరలోనే చేపడతామని ఆమె భరోసా ఇచ్చారు. ముందే జరుగుతున్న వాస్తవమని స్పష్టం చేశారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి విషయంలో వస్తున్న వార్తలపై స్పందిస్తూ, కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచేందుకు ఇప్పటికే రూ. 29 కోట్ల నిధులు మంజూరయ్యాయి" అని తెలిపారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాకుండా, ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో అత్యాధునిక వైద్య పరికరాలు, డయాలసిస్ సెంటర్ వంటి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు.

**35 సీట్లు గెలిపించండి.. రూ. 1000 కోట్లు తెస్తా:**

ప్రస్తుతం మున్సిపల్ శాఖ కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర ఉన్నదని ఆమె గుర్తు చేశారు. మున్సిపాలిటీలోని 35 వార్డులకు 35 వార్డులు గెలిపించి తన చేతిలో పెడితే, ముఖ్యమంత్రి దగ్గర మనందరి మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి ఒప్పజెప్పి పట్టణానికి రావాల్సిన నిధులతో పాటు అదనంగా రూ. 1000 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు వచ్చినా అభివృద్ధిని ఆటంకపరుస్తారని, అందుకే అందరినీ కాంగ్రెస్ వైపే నిలపాలని కోరారు.

**- గంజాయి బ్యాచ్ కావాలా? అభివృద్ధి చేసే కాంగ్రెస్ కావాలా? ప్రజలే తేల్చుకోవాలి**

గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కొన్ని పొరపాట్ల వల్ల బీఆర్ఎస్ ఒకటో రెండో సర్పంచులు గెలవడంతో కోదాడలో మళ్లీ గంజాయి బ్యాచ్‌లు హల్చల్ చేస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, ఆగడాలు చూసి ప్రజలు విసిగిపోయారు. మళ్లీ అటువంటి పరిస్థితులు రావద్దంటే బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వకూడదు. వారికి ఒక్క సీటు వచ్చినా అభివృద్ధిని అడ్డుకుంటారు" అని ఎమ్మెల్యే ప్రజలను హెచ్చరించారు.గత పాలకులు ఏం చేశారు? ఎక్కడ దందాలు చేశారు? అనే విషయాలపై ఫైటింగ్ చేస్తూ సమయం వృధా చేసే ఓపిక నాకు లేదు. నేను కోదాడ పట్టణాన్ని అభివృద్ధి చేయడానికే వచ్చాను, ఆ బాధ్యతనే నెరవేరుస్తాను" అని కోదాడ ఎమ్మెల్యే నలమాడ పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు.

**రోడ్డు సమస్యకు స్వయంగా పరిష్కారం:**

వార్డులోని దీర్ఘకాలిక సమస్య అయిన బాలాజీ అపార్ట్‌మెంట్ నుండి గుడిబండ రోడ్డు దుస్థితిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. "ఎన్నికలు ముగిసిన మరుక్షణమే స్వయంగా నేనే పర్యవేక్షించి ఈ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాను. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేరుగా నా దగ్గరకు రావచ్చు" అని భరోసా ఇచ్చారు. కోదాడలో 34 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు చేతి గుర్తుపై ఓటు వేయాలని, అయితే 2వ వార్డులో మాత్రం ఉంగరం గుర్తు కలిగిన అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె నియోజకవర్గ ప్రజలకు విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, డీసీసీబీ చైర్మన్ పాండురంగారావు, సామినేని ప్రమీల రమేష్, మాట్లాడుతూ.. వార్డుల్లో ఉన్న ప్రతి చిన్న సమస్యను తామంతా అండగా ఉండి పరిష్కరిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డుల అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, 19 వ వార్డు ఇన్చార్జి మండలపు శేషయ్య, లక్ష్మారెడ్డి, బొబ్బ కోటిరెడ్డి, నలజాల శ్రీనివాస్, ఈర్ల రోజా రమణి, కొల్లా లక్ష్మి ప్రసన్న,పోటు రంగారావు, ముంద్రా రామారావు,యాదగిరి, నేరెళ్ల వెంకటరెడ్డి, వీరబాబు, అజ్జి నాయక్,పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# నాలుగో వార్డ్ అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించండి

**సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్**

ఆలేరు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మిని గెలిపించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎం.ఏ. ఇక్బాల్ అన్నారు.ఆదివారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్‌లో సిపిఎం అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.ఏ. ఇక్బాల్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే అభ్యర్థి మొరిగాడి భాగ్యలక్ష్మికి సుత్తి–కొడవలి–నక్షత్రం గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సిపిఎం అభ్యర్థిని గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి



రమేష్, జూకంటి పౌల్, సుధాగాని సత్య, రాజయ్య, సంఘీ రాజు, పిక్క గణేష్, వడ్డేమాన్ బాలరాజ్, ఘనగాని మల్లేష్, బొప్పిడి యాదగిరి, చెన్న రాజేష్, కాసుల నరేష్, మొరిగాడి పుష్ప, స్వరూప, చంద్రకళ, ఘనగాని భాగ్యమ్మ, ఐలి అంజమ్మ, మొరిగాడి మంజుల, అనిత, ఎండి మతిన్, ఎండి అఖిల్ పాల్గొన్నారు.

# అదుపుతప్పి సాగర్ ఎడమ కాలువలోకి దూసుకెళ్లిన కారు

**ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత, డ్రైవర్ సురక్షితం**

నిడమనూరు,ఫిబ్రవరి08(ప్రజాజ్యోతి):సాగర్ ఎడమ కాల్వలోకి కారు దూసుకెళ్లిన సంఘటన శనివారం రాత్రి నల్లగొండ జిల్లాలోని నిడమనూరు మండలంలోని ముకుందాపురం శివారులోని చోటుచేసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం కంపాసాగర్ కు చెందిన తల్లం పుల్లయ్య, ఆయన భార్య



పద్మ, ఉదయం కారులో భార్య భర్త లు కలిసి కారులో మిర్యాలగూడెం వెళ్లారు. పని నిమిత్తం తిరిగి సాయంత్రం సమయంలో గ్రామానికి వెళుతుండగా నిడమానూరు మండలం ముకుందాపురం గ్రామశివారులోని కంపాసాగర్ వెళ్లేదారిలో ఉన్న సాగర్ ఎడమకాల్వలోకి కారు దూసుకెళ్లింది. డ్రైవర్ అద్దాలు పగులగొట్టుకుని బయటపడగా,భార్యభర్తలు ఇద్దరు కారులోనే ఉండిపోయారు. హుటాహుటినా పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారు. ముకుందాపురం గ్రామ శివారులోని ఎన్ఎస్పీ కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనపై ఆదివారం రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ముకుందాపురం శివారులోని ఎన్నెస్పీ కెనాల్ వద్ద ప్రమాద సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు.సంఘటన జరగడానికి గల కారణాలను, కారు ప్రమాద సంఘటనలో చనిపోయిన వారి వివరాలు ఇతర వివరాలను స్థానికులు,అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదుపుతప్పి సాగర్ ఎడమ కాలువలోకి దూసుకెళ్లిన కారు విషయం పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంపసాగర్ కు చెందిన భార్యా భర్తలు పుల్లయ్య, పద్మలు ప్రయాణిస్తున్న కారు ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పీ కెనాల్ లో ఆదుపుతప్పి



పడిపోవడం జరిగిందని, విషయం తెలిసిన వెంటనే రెవిన్యూ, పోలీస్, ఫైర్,గజ ఈతగాళ్ళు,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు ప్రమాద స్థలాన్ని చేరుకొని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే రాత్రి సమయమైనందున కారును వెంటనే బయటకు తీయలేకపోవడం జరిగిందన్నారు.ఆదివారం ఉదయం రెస్క్యూ బృందాలు కారును బయటికి తీశాయని, అలాగే ప్రమాదంలో మృతి చెందిన పద్మ



మృతదేహం లభ్యం కాగా భర్త పుల్లయ్య మృతదేహం దొరకాల్సి ఉందన్నారు .అన్ని బృందాలు ఆదివారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని వెలికి తీస్తామని, ఈ సంఘటనలో ఎన్ డి ఆర్ఎఫ్ బృందం కూడా తమతో సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ శనివారం రాత్రి 7:30 ప్రాంతంలో ముకుందాపురం వద్ద ఎన్ఎస్పీ కెనాల్ లో కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటనలో రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాయని, కారును వెంటనే గుర్తించినప్పటికీ చీకటి కారణంగా శనివారం వెలికితీయలేకపోయామని తెలిపారు.ఆదివారం ఉదయమే కారును బయటకు తీయడం జరిగింది .అలాగే చనిపోయిన మహిళ మృతదేహాన్ని కూడా వెలికి తీశామన్నారు.అన్ని శాఖల సమన్వయం,సహకారంతో గల్లంతైన పుల్లయ్య మృతదేహాన్ని కూడా వెలికి తీస్తామని తెలిపారు.రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై . అశోక్ రెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, స్థానిక రెవెన్యూ,పోలీస్,ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.



# 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వాసు విస్తృత ప్రచారం



**చండూరు,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లా , చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న పుర ఎన్నికల నేపథ్యంలో రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుషిపాక వాసు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుర పీఠం అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా వెళ్లి ఓటర్లను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ప్రచారంలో మాట్లాడిన బుషిపాక వాసు మాట్లాడుతూ, చిన్న వయసులోనే తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని ప్రజల సేవకే అంకితం చేస్తానని చెప్పారు.వార్డులోని ప్రతి ఒక్కరూ చేయి గుర్తుకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరిన వాసు, గెలుపు సాధిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# 10వ వార్డులో బీజేపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**చండూరు, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ 10వ వార్డు బీజేపీ అభ్యర్థి భూతరాజు శ్రీహరి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. విజయమే లక్ష్యంగా ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,బీజేపీ కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు వివరిస్తూ, కేంద్రం నుంచి



మున్సిపాలిటీలకు వచ్చే నిధుల గురించి వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు



**ఆలేరు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**

ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో మైనార్టీలను ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని, మైనార్టీ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్ అన్నారు.ఆలేరు పట్టణంలో ఆదివారం దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమ పథకాలు మైనార్టీలకి అందాయని చెప్పారు. షాదీ ముబారక్, రంజాన్ తోఫ తో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీకి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ ,పట్టణ టిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, మాజీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండిగఫూర్, మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి బాబు ,ఎండి ఫయాజ్ ,ఎండి యూసఫ్ ,ఎండి గోరేమియా, ఎండి జమాల్ ,క్రిస్టియన్ మైనార్టీ నాయకులు గంపల విజయ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి బలమని పున్న కైలాస్ నేత

**చండూరు, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి):**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేది తమ సంక్షేమ పథకాలేనని డీసీసీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత అన్నారు. ఆదివారం ఆయన చండూరులోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలూ దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఆ పార్టీలకు ప్రజల మద్దతు లేదని, చండూరులో కాంగ్రెస్ వైపే ప్రజలు నిలిచారని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కల్మి కొండ పారిజాత జనార్దన్, మంచుకొండ సంజయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, గట్టుపల్ సర్పంచ్ నామని జగన్నాథం, నేర్లకంటి రవికుమార్, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం

**- 12 స్థానాలు గెలుపే లక్ష్యంగా..**

**- ప్రచార సభలో ఎంపీ రఘువీర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి**

**హాలియా,ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో హాలియా మున్సిపాలిటీలో 12 స్థానాలను గెలుచుకొని కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఎంపీ రఘువీర్ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా హాలియాలోని 8,9 వార్డుల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పాత్ర వెలకట్టలేనిదని తెలిపారు.గత పది ఏళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది దేనిని విమర్శించారు.రూ.30కోట్ల రూపాయలతో అమృత్ స్కీం ద్వారా హాలియా మున్సిపాలిటీలో తాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. దీంతోపాటు హాలియాలో అంతర్గత రహదారులు సీసీ డ్రైనేజీల కోసం మరో రూ.15 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఎన్నికల అనంతరం అట్టి పనులకు టెండర్లు పిలవనున్నట్లు తెలియజేశారు.



ఎనిమిదవ వార్డు గౌహర్ జబీన్ మజహర్ తొమ్మిదవ వార్డు చెరుపల్లి ముత్యాలు లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,అంకతి సత్యం కాకునూరి నారాయణ గౌడ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నేర్వటి వెంకట్ రెడ్డి,పాండు నాయక్,షేక్ అన్వరుద్దీన్,పొదిల కృష్ణ,కొమ్మన బోయిన శేఖర్,గాలి రవికుమార్ గౌడ్,చల్ల మట్టారెడ్డి, నసీరుద్దీన్,యడవల్లి రాంబాబు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు... పగుళ్లే పగుళ్లు

**కాంట్రాక్టర్ల ధనదాహానికి మూణ్నాళ్ల ముచ్చటగా రోడ్లు**

**గుండాల, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో నిర్మించిన సీసీ రోడ్లలో నాణ్యత లేక మూణ్నాళ్ల ముచ్చటగా మారాయి. నిర్మాణ పనులు పూర్తయిన నెల రోజులు గడవకముందే రోడ్లపై పగుళ్లు తేలడంతో గ్రామ ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఈ పనులను ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలనే తొందరలో కాంట్రాక్టర్లు నాణ్యతను పూర్తిగా విస్మరించి హడావుడిగా పనులు నిర్వహించారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపాధి హామీ పథకం ద్వారా 2022-2023 సంవత్సరంలో రూ.90 లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించాయి. అయితే గడువు సమీపించడంతో పనులను వేగంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో



నాణ్యతను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఒకేసారి అనేక పనులు చేపట్టి రాత్రింబవళ్లు నిర్మాణాలు నిర్వహించి అనంతరం బిల్లులు సమర్పించడం సాధారణంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నిబంధనల ప్రకారం కనీసం 15 రోజుల పాటు వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉండగా, కేవలం ఒకటి రెండు రోజులు మాత్రమే నిర్వహించి వదిలేస్తున్నారని అన్నారు. దీంతో నిర్మించిన కొద్ది రోజుల్లోనే రోడ్లు ఎక్కడికక్కడ పగుళ్లు వస్తున్నాయి. సిమెంట్, ఇసుక, కంకర సరైన నిష్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల రోడ్ల బలహీనత బయటపడుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం 15 సెంటీమీటర్ల మందంతో నిర్మించాల్సిన రోడ్లను తక్కువ మందంతో నిర్మించారు అని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారులు తక్షణమే స్పందించి సీసీ రోడ్ల నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పనులను సాంకేతిక ప్రమాణాల ప్రకారం నిర్వహించలేదని వారిపై చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణ పనుల్లో పారదర్శకత తీసుకురావాలని, పనుల నాణ్యతను తనిఖీ చేసి అవసరమైతే పునర్నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా కప్పరి కనకరెడ్డి, జిట్ట సత్తయ్య, గన్న వెంకట్ రెడ్డి, అండెం ప్రశాంత్ రెడ్డి, గన్న లక్ష్మారెడ్డి,



బుషిగంపల కృష్ణ, నవీన్, చిటికలయ్య రాజశేఖర్ రెడ్డి తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



# రెండు మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**ఆలేరు ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో, అలాగే ఆలేరు పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలేరు పట్టణంలోని గౌడ సంఘ భవనం, బస్ స్టాండ్ పరిసరాల్లో, రైల్వే గేటు చౌరస్తా వద్ద భారీ జనసంద్రం మధ్య కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆలేరు మరియు యాదగిరిగుట్ట పట్టణాల్లోని మున్సిపల్ వార్డుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలలోకి వెళ్తే ప్రతి ఒక్కరూ ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వల్ల సంతోషంగా ఉన్నారని అందుకే మరోసారి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇప్పటికే యాదగిరిగుట్టలో ఒక వార్డు కౌన్సిలర్ ని ఏకగ్రీవం చేసుకోవడం జరిగిందని, ఆ ఒక్క సీటే కాకుండా అన్ని సీట్లకు సంబంధించిన బి ఆర్ ఎస్ అభ్యర్థులు మాతో టచ్ లో ఉన్నారని బీర్ల ఐలయ్య గారు తెలిపారు. ప్రజల్లో ప్రభుత్వానికి, మాకు వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక అనేక రకాల ఆరోపణలు చేస్తున్నారని.. గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు మహేందర్ రెడ్డి దొర అహంకారంతో మాట్లాడుతున్నారని మీకు పుట్టగతులు లేవని అన్నారు. మీకు ప్రజల్లో ఆదరణ ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల, ఎన్నికలలో, ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు రాబోయే రోజులలో మీకు గోరీకట్టబోతున్నారని అన్నారు.
ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా మా కొడుకు ఐలయ్య మీతోనే మేము అని ఆశీర్వాదం ఇస్తున్నారన్నారు. మీరు బిజెపి తో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని, మేము సేవలు చేసి ప్రజాపాలన అందిస్తూ ప్రజలను ఓట్లను అడుగుతున్నామని అన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, 12 వార్డుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి



**-- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి)**

బిఆర్ఎస్ పాలనలోనే భూదాన్ పోచంపల్లి పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పోచంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో మరింత ప్రగతికి బిఆర్ఎస్‌నే సరైన ఎంపిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు గుండు మధు, సన్న అనిత నరసింహ యాదవ్, కొండమడుగు రవి, ఏనుగు జంగారెడ్డి, పెద్దల చక్రపాణి, బాత్క లింగస్వామి యాదవ్, కర్నాటి వరలక్ష్మి, రాపోలు కావ్య, దేవరాయ శివలింగం, జెల్ది అంజమ్మ, చేరాల లహరి కిరణ్, కూడికల అఖిల, చింతకింది శ్వేత కిరణ్ పాల్గొన్నారు. అలాగే మాజీ ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సీత వెంకటేశ్, రావుల శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఆలేరు ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

పోస్టల్ బ్యాలెట్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఆలేరు మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ అధికారి, ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించి ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సెంటర్ 8 ,9 తేది రెండు రోజులలో అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా ఎన్నికల అధికారి కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, రిటర్నింగ్ ఆఫీసర్లు వి ఆంజనేయులు, ఎం. సత్యాంజనేయ ప్రసాద్, పి. అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఏం తిరుపతి రెడ్డి, కే. ఉమా శంకర్, ఎస్ సత్తిరెడ్డి, సిహెచ్ ఉదయ్ కుమార్ ,మున్సిపల్ మేనేజర్ బి. జగన్ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధే నా లక్ష్యం.. ఒక్క అవకాశం ఇవ్వండి

**1వ వార్డు ఓటర్లను అభ్యర్థించిన బీఆర్ఎస్ అభ్యర్థి చొల్లేటి నరేష్**

**ఇంటింటి ప్రచారంలో లభిస్తున్న బ్రహ్మరథం**

**మోత్కూర్, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో 1వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి చొల్లేటి నరేష్ ఆదివారం వార్డులో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా మీ ముందుకు వస్తున్నానని, ఒక్క అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి బాట పట్టిస్తానని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రతి గడపను సందర్శించిన చొల్లేటి నరేష్ మహిళలు, వృద్ధులు, యువత ఆశీస్సులు తీసుకున్నారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యావంతుడిగా, వార్డు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాను. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే 1వ వార్డు రూపురేఖలే మారుస్తాను" అని స్పష్టం చేశారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు



ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే పట్టణ ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. నిజాయితీగా పనిచేసే వారిని గెలిపిస్తేనే మోత్కూరు పట్టణం రాబోయే ఐదేళ్లలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. విజ్ఞులైన ఓటర్లు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజ మార్పుకు పత్రికలే ఆయుధం

**గరిడేపల్లి, ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి) :**

సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అవే సమాజ మార్పుకు శక్తివంతమైన ఆయుధాలని కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ బొల్లెపల్లి రామనాథం అన్నారు. ఆదివారం సర్పంచ్ ఆధ్వర్యంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడం లో, అవినీతి నిర్మూలనలో, సామాజిక స్పృహ పెంపొందించడంలో పత్రికల పాత్ర ఎనలేనిదన్నారు. నిజాయితీతో కూడిన వార్తల ద్వారానే సమాజంలో అవగాహన పెరుగుతుందని, ప్రజల హక్కుల పరిరక్షణలో పాత్రికేయులు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పాత్రికేయుల కృషిని సమాజం గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెదమర్తి అంజి, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కీత పరుశురాం, షేక్ సైదా హుస్సేన్, నర్సింగ్ వెంకన్న, నర్సింగ్ కాశయ్య, పోలంపల్లి సైదులు, గుండు వీరబాబు, దాసరి నాగేంద్రబాబు, షేక్ సలీం, చనగాని నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్ మున్సిపల్ 5వ వార్డు -- కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం

**కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి మొగుళ్ల స్వాతిరెడ్డి**




**మోత్కూరు ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ 5వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉధృతంగా కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ పార్టీ అభ్యర్థి మొగుళ్ల స్వాతి శేఖర్ రెడ్డి ప్రజల నిత్యజీవితాన్ని అతలాకుతలం చేస్తున్న కోతుల బెడదపై ఘాటైన హామీ ఇచ్చారు. ఇళ్లపైకి దూకే కోతులు, భయంతో పిల్లలను బయటకు పంపలేని పరిస్థితి, ఇది అభివృద్ధి కాదు, ఇది నిర్లక్ష్యం. గెలిచిన వెంటనే కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం తీసుకొస్తాను అని స్వాతి శేఖర్ రెడ్డి, స్పష్టం చేశారు. సంవత్సరాలుగా 5వ వార్డులో కోతుల సమస్యపై అధికారులూ, ప్రజాప్రతినిధులూ కేవలం మాటలకే పరిమితమయ్యారని ఆమె ఆరోపించారు. ఎన్నికలు వచ్చాయంటే హామీలు... తర్వాత మౌనం అన్న రాజకీయ సంస్కృతిని ఈసారి మార్చాలని పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకుంటున్న స్వాతి శేఖర్ రెడ్డి, అటవీ శాఖతో సమన్వయం, శాస్త్రీయ పద్ధతుల్లో కోతుల నియంత్రణ, పునరావాస చర్యలతో సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. కేవలం కోతుల సమస్యకే పరిమితం కాకుండా, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలపై కూడా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ప్రజల ముందుకు వచ్చారు. పార్టీ పేరు కోసం కాదు... ప్రజల ప్రశాంత జీవనం కోసం పోటీ చేస్తున్నాను అని ఆమె అన్నారు. 5వ వార్డులో ఇప్పటికే స్వాతి శేఖర్ రెడ్డి, కి అనుకూల వాతావరణం నెలకొంటోంది. ప్రజల సమస్యలపై స్పష్టత, ధైర్యంగా మాట్లాడే తత్వం ఆమెకు బలంగా మారింది. ఈసారి మాటల నాయకత్వం కాదు చర్యల రాజకీయానికి అవకాశం ఇవ్వాలంటూ, మోత్కూర్ 5 వ వార్డులో మొగుళ్ల శేఖర్ రెడ్డి, పేరు గట్టిగా వినిపిస్తోంది.

# ముక్తాపూర్‌కు ఉచిత అంబులెన్స్ సౌకర్యం

**- 1వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):

ప్రజల సౌకర్యార్థం ముక్తాపూర్ గ్రామానికి ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని 1వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్ తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను కోరారు.



ఈ సందర్భంగా ముక్తాపూర్ గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించిన తన సొంత మేనిఫెస్టోను ఆయన ప్రకటించారు. రాజకీయ రంగులు లేని ప్రజాపాలనే తమ లక్ష్యమని, గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు ఆలోచించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# మరో 10 ఏళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారం

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి పనులు**

**నల్లగొండను మహానగరంగా తీర్చిదిద్దుతా**

**కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థుల డివిజన్లో మంత్రి రోడ్ షో**

**నల్లగొండ పిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజలకు పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం 34, 33, 32, 31, 24, 23, 44, 22, 45,45, 43 డివిజన్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా కాలనీలలో మంత్రి రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్లగొండను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం కోసమే నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.మున్సిపాలిటీ నుంచి నల్గొండ కార్పొరేషన్ గా మారడంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు.గత రెండేళ్లలో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు రూ.700 కోటతో బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా పట్టణంలోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను పూర్తి చేయడంతో పాటు 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.34వ డివిజన్లో ఉన్న బక్కతాయి కుంటను సందర్శకులకు ఆహ్లాదం కలిగించే విధంగా అభివృద్ధి చేసేందుకు తగిన నిధులు వెచ్చిస్తానని తెలిపారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువస్తానని స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు.అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ రావులు చేసిన అవినీతిపై సొంత సొంత కూతురు ప్రశ్నిస్తున్న వారి వద్ద సమాధానం లేదని విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో దోసుకున్నారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేద ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఈనెల 11న జరిగే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో పాటు అన్ని డివిజన్లో పార్టీ అభ్యర్థులను రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపించాలని కోరారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే డివిజన్లో ఏ సమస్య ఉన్న పరిష్కారం అవుతుందని అన్నారు.ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే ఆయా ప్రాంతాలలో పేద ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ నిధులతో పాటు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే 8 కోట్ల రూపాయలతో ప్రకాశం బజార్లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి బొట్టుగూడ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అన్ని వసతులతో ఇలాంటి పాఠశాల దేశంలో కూడా ఎక్కడ లేదన్నారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఏ అవసరమొచ్చినా ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని స్పష్టం చేశారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హఫీజ్ ఖాన్,నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, 34 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి,13 డివిజన్ అభ్యర్థి గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, 33 వ డివిజన్ అభ్యర్థి రేగట్ట అండాలు లింగస్వామి, 31 డివిజన్ అభ్యర్థి కౌసర్, 24వ డివిజన్ అభ్యర్థి ఆతియా కౌసర్, 23వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ మహబూబ్ అలీ, 44వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ ఇర్ఫాన్ ఆమేద్, 22వ డివిజన్ అభ్యర్థి అమీనా ఫరీనా, 45వ డివిజన్ అభ్యర్థి అష్రఫ్ అలీ,
46వ డివిజన్ అభ్యర్థి మహమూద్ అలీ, 43వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఎండి ఖలీల్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








# పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి కళ్లముందే ఉంది : కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 8 ( ప్రజా జ్యోతి ): పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చౌటుప్పల్‌లో జరిగిన అభివృద్ధి పనులు, అమలైన సంక్షేమ పథకాలు కళ్లెదుటే స్పష్టంగా కనిపిస్తున్నాయని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 4, 5, 6, 7, 8, 14, 18వ వార్డుల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో కార్నర్ షో లో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ





అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చౌటుప్పల్‌లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులతో పాటు పలు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే చౌటుప్పల్‌కు రెవెన్యూ డివిజన్ హోదాతో పాటు మున్సిపల్ కేంద్రంగా గుర్తింపు తీసుకువచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ నిర్ణయాల వల్ల చౌటుప్పల్ అభివృద్ధికి నూతన దిశ లభించిందన్నారు. మూడు సంవత్సరాల్లో చౌటుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చిన ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, గడిచిన రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చూపాలని ఆయన సవాల్ విసిరారు. హామీలు కాదు, పనులే ప్రమాణమని పేర్కొంటూ ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## పసునూరు హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాంపల్లి,ఫిబ్రవరి,08(ప్రజాజ్యోతి):మండలంలోని పసునూరు గ్రామంలో 2005- 2006 లో పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత తమ స్నేహితులు చదువు నేర్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు పట్టలేని ఆనందంతో మురిసిపోయారు. చిన్ననాటి మధురానుభూతులను, జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా తమ గురువులను శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఆత్మీయ సమ్మేళనం వారు ఒక గొప్ప అనుభూతిని పొందినట్లు తెలిపారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడానికి దూర ప్రాంతాల నుంచి వచ్చారు. ఆనందంతో పరవశిస్తూ తిరుగు ప్రయాణం చేశారు.




# 47వ డివిజన్లో సింగం లక్ష్మీ రామ్మోహన్ను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

### డివిజన్లో విస్తృత ప్రచారం నిర్వహించిన నాయకులు ఓటర్ల నుండి అపూర్వస్తోందన

### నాయకురాలిగా కాదు సేవకురాలుగా ముందుకు వస్తున్న

### అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింగం లక్ష్మి రామ్మోహన్

నల్గొండ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఆదివారం 47వ డివిజన్లో బస్టాండ్ సమీపంలో బిఆర్ఎస్ అభ్యర్థి సింగం లక్ష్మీ రామ్మోహన్ డివిజన్లో విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్నామని, ఈ డివిజన్లోని కాలనీలా అభివృద్ధికి ఎంతో కృషి చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించామని, కార్పొరేటర్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని డబ్బులు పెట్టి గెలవాలని చూస్తున్న ఓటర్లు వారికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిత్యం పార్టీలు మారుతూ.. రాజకీయాలను అపహాస చేసిన వారిని ఈసారి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారన్నారు. తాము గెలిచిన వెంటనే డివిజన్ అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేస్తామని ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో అన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కేసీఆర్ నాయకత్వాన్ని మళ్లీ రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చే దిశగా కీలకంగా ఉంటామని అన్నారు. ఈ ప్రచారంలో నాయకులు సింగం విజయ్ కుమార్, 47 డివిజన్ ఇంచార్జ్ తుమ్మల లింగస్వామి, రవీందర్, చామల నవీన్ కుమార్, కాజా మొయినుద్దీన్ అన్వాద్ మోహిజ్, అనిల్ బకరం జయకుమార్, కామేశ్వరి, సువర్ణ, రేణుక, భాగ్య ,అలివేలు స్వప్న ,వెన్నెల, కామేశ్వరి రేణుక అలివేలు, స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఈనెల 11వ తేదీన స్థానిక సెలవు దినం

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

నల్గొండ జనవరి 8 (ప్రజా జ్యోతి)




ఈనెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ, హాలియా, నందికొండ, చండూరు, దేవరకొండ, చిట్యాల మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను ఈనెల 11 న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మున్సిపల్ ఎన్నికలు జరిగే అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పబ్లిక్ మరియు ప్రైవేట్ అండర్ టేకింగ్స్ , ఫర్మ్ లలో పని చేసే ఉద్యోగులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకుగాను నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ చట్టం -1881 కింద చెల్లింపుతో కూడిన సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అందువల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర 6 మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, ఇతర అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగులు, పబ్లిక్ ప్రైవేట్ అండర్ టేకింగ్, ఫర్మ్ ల లో పనిచేసే ఉద్యోగులు మున్సిపల్ ఎన్నికలలో ఓటు వేసి వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

# సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తా... ఆశీర్వదించండి

- 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సన్న అనిత నర్సింహ యాదవ్

- భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):

ప్రజలకు నిజాయితీగా సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని, అవసరమైతే సొంత డబ్బులు ఖర్చు పెట్టి అయినా ప్రజాసేవకు సిద్ధంగా ఉంటానని 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సన్న అనిత నర్సింహ యాదవ్ అన్నారు. ఆమె ఆదివారం 1వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా నిలుస్తానని పేర్కొన్నారు. పేదలు, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి త ˇ న న ు ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ప్రజల ప్రేమ, మద్దతుతో విజయం సాధించి, 1వ వార్డును ఆదర్శ ఎా ం ్ డ గా తీర్చిదిద్దుతానని సన్న అనిత నర్సింహ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



# ఆర్యవైశ్యులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి



**హాలియా,ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి)**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని ఇది గతంలోనే తీసుకున్న నిర్ణయం అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య అన్నారు. ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బీఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలిపించుకున్నామని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్ ను గెలిపించుకోవాలని అదేవిధంగా 7వ వార్డులో అత్యధికంగా ఉన్న ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని మిగతా వార్డులలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయాలన్నారు. కొంతమంది సంఘంలో చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అది సరికాదని మేము మాతో పాటు అనేక వర్గాల వారు వ్యాపారంలో భద్రత రక్షణ అభివృద్ధి కోరుకుంటున్నామే తప్ప రాజకీయాలు చేయమన్నారు. నాడు జానారెడ్డి ఆర్యవైశ్యులైన చిన్న మల్లయ్యను ఎంపీపీగా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చేసిన ఘనత వారిదేనన్నారు.వ్యాపార వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని దానికి అందరూ కట్టుబడి ఉండాలని అభ్యర్థించారు.సమావేశంలో చీదెళ్ళ లింగయ్య ,తేలప్రోలు శేఖర్, చిట్టిప్రోలు యాదగిరి,పాంపాటి శ్రీనివాస్,యాద ఈదయ్య,నెలంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిందలకు భయపడను... ప్రజల అభ్యున్నతికే నా పోరాటం

**- 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి**

**భూదాన్ పోచంపల్లి (ప్రజాజ్యోతి):**

తనపై బీఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు నిందలు వేసినా వాటికి భయపడకుండా ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతానని 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి అన్నారు. ఆయన 2వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. మధ్యనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. రాజకీయ దుష్ప్రచారాలకు తావివ్వకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ప్రజలే తన బలం, ప్రజల ఆశీర్వాదమే తన విజయానికి మూలమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. 2వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని కొండమడుగు ఎల్లస్వామి ధీమా వ్యక్తం చేశారు.



# వార్డు అభివృద్ధి నా బాధ్యత

## గడప గడపకూ గౌడవర్తి భరోసా

## మూడవ వార్డు రూపురేఖలు మారుస్తానన్న కాంగ్రెస్ అభ్యర్థి రాజప్రసాద్

## నందికొండలో ముమ్మరంగా సాగుతున్న ఇంటింటి ప్రచారం





**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి**

హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటాను అంటూ నందికొండ మున్సిపాలిటీ 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గౌడవర్తి రాజప్రసాద్ ఓటర్లకు భరోసా కల్పిస్తున్నారు,ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి,కాంగ్రెస్ హయాంలో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు, అనంతరం రాజప్రసాద్ మాట్లాడుతూ,సేవ చేయడం కోసమే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానను,ఏ చిన్న సమస్య వచ్చినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు,3వ వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు వార్డులో అస్తవ్యస్తంగా వున్న వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికీ చేరేలా చూస్తానను అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఓటర్లకు వివరించారు,ఓటర్లు సైతం రాజప్రసాద్‌కు ఘనస్వాగతం పలుకుతూ,స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాజీ నగర్‌లో గులాబీ జోరు

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**



హనుమానాయక్ గెలుపు కోరుతూ ముమ్మర ప్రచారం
కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ 7వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం ముమ్మరం చేశారు. వార్డు అభ్యర్థి హనుమానాయక్ విజయాన్ని కాంక్షిస్తూ వార్డు యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో హనుమానాయక్ ముందుంటారని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# యావత్ కోదాడకు అర్కిటెక్చర్ డిజైన్‌తో సమగ్ర అభివృద్ధి

## కాంగ్రెస్‌తోనే పట్టణ ప్రగతి సాధ్యం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):**

యావత్ కోదాడ పట్టణాన్ని ఆధునిక అర్కిటెక్చర్ డిజైన్‌తో వైభవంగా అభివృద్ధి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూనం కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోదాడను సుందరంగా, సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పట్టణానికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, పార్కులు, ఆధునిక మౌలిక వసతులు అన్నింటినీ అర్కిటెక్చర్ డిజైన్‌తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోదాడను ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో బలమైన మెజారిటీ అవసరమని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి వేగంగా జరిగిందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మున్సిపాలిటీకి పంపాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. వార్డు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అభ్యర్థి తూనం కృష్ణ ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు.

